## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 22.10.2018.**

## బస్సులు, ఆటోలలో మరియు రద్దీగా ఉన్న ప్రాంతాలలో బ్యాగ్‌లు కోయుట, జిప్పలు తీయుట ద్వారా ఏడు నేరాలకు పాల్పడిన పాత మహిళా నేరస్థురాలు అరెస్ట్

***ఆమె వద్ద నుండి ఏడు కేసులలో సుమారు రూ.6 లక్షల విలువ చేసే 184 గ్రాముల బంగారం మరియు నగదు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్‌జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు బస్సులలో దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21 .10.2018న సిసిఎస్ పోలీసులకు అందిన సమాచారం మేరకు వన్‌టౌన్, శివాలయం వీధిలోని పాత శివాలయం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న 45 సంవత్సరాల పాత నేరస్థురాలిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

.

విచారణలో…ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, శివాపురం గ్రామానికి చెందిన ద్వారకాచర్ల గిరిజా కుమారి అలియాస్ గిరిజ(45) సంవత్సరాల వయస్సుగల పాత నేరస్థురాలిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఈమె బస్సులు, ఆటోలలో మరియు రద్దీగా ఉన్న ప్రాంతాలలో బ్యాగ్‌లు కోయుట, జిప్పులు తీయుట ద్వారా గతంలో నెల్లూరు, నర్సరావుపేటలలో అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకువచ్చి మరలా తన పాత నేర ప్రవృత్తిని మానక, విజయవాడ నగరంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-4, మొత్తం-7 దొంగతనాలలో నగదు మరియు బంగారం దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితురాలిని అరెస్ట్ చేసి, ***ఆమె వద్ద నుండి ఏడు కేసులలో సుమారు రూ.6 లక్షల విలువైన 184 గ్రాముల బంగారం మరియు నగదు స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.21.10.2018న వన్‌టౌన్, శివాలయం వీధిలోని పాత శివాలయం వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న పాత నేరస్థురాలిని అరెస్ట్ చేసి, ***ఆమె వద్ద నుండి ఏడు కేసులలో సుమారు రూ.6 లక్షల విలువైన 184 గ్రాముల బంగారం మరియు నగదు స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

--xx--